క్లుప్తంగా

విశ్వకర్మ కౌశిల్ సమన్‌తో అభివృద్ధి

గిద్దలూరు రూరల్: విశ్వకర్మ కౌశిల్ సమన్ పథకాన్ని ప్రతి విశ్వబ్రాహ్మణుడు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి అన్నారు. పట్టణంలోని కాశికాంబ ఆలయంలో విశ్వబ్రాహ్మణుల సంఘ సభ్యులతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌశిల్ సమన్ పథకం లబ్ధి పొందాలంటే ఆర్టిజన్ కార్డు తీసుకోవాలన్నారు. విశ్వకర్మ అభివృద్ధి సమితి నిర్వాహకులు కోటిలింగాచారి, బ్రహ్మానందం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముగిసిన కొడు పీర్ల పండగ



పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

కొమరోలు: మండలంలోని సూరవారిపల్లెలో కొడు పీర్లపండుగ వేడుకలు ఆదివారంతో ముగిశాయి. రంతు బాదుల్లాస్వామి, ఖాశింస్వామి, పెద్దపీరయ్య స్వాముల కొడు పీర్లపండుగను నాలుగు రోజులుగా సూరవారిపల్లె గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం పీర్లను పురవీధుల్లో ఊరేగించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన



టాలెంట్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులు

దర్శి: ప్రజా సంకల్ప వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన లభించింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధిరె రంగసాయి రెడ్డి సుమారు నాలుగు వేల మంది విద్యార్థులకు పది సెంటర్‌లలో నిర్వహించారు. రంగసాయి రెడ్డి మాట్లాడుతూ దర్శి మండలంలో 2500 మంది హాజరైనట్లు చెప్పారు. దర్శి అసెంబ్లీ ఇన్‌చార్జ్ సిద్ది కోటిరెడ్డి మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్, ఆర్టీఏ చట్టాలు, ప్రాథమిక హక్కులు, బాధ్యతలు వంటి వాటిపై అవగాహన కలిగేలా ఈ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. దర్శి కో ఇన్‌చార్జ్ గంగిశెట్టి సాయితేజ, నాయకులు వెంకటేశ్వర్లు, హరీష్, వెంకటరెడ్డి, నవ్య పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం



రైతులతో మాట్లాడుతున్న ఏపీడీ సుభాషిణి, రాధా శింగమనేని

ఒంగోలు రూరల్: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం బాగుంటుందని ఏపీడీ సుభాషిణి అన్నారు. మండలంలోని ఉలిచి గ్రామంలో రైతు సాధికారిక సంస్థ కమ్యూనిటీ నేచరల్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్ట్ వారు నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 20 సెంట్లలో సంవత్సరం పొడవునా ఆదాయంతో పాటు ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు పండించే విధానంపై అవగాహన కల్పించారు. ఏటీఎం మోడల్‌లో తయారు చేయడం గురించి వివరించారు. నేటి కాలంలో ఆకుకూరలు, కూరగాయల ధరలు మారుతూ ఉన్నాయని, ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా సాగు చేస్తే డిమాండ్ ఉందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి రాధా శింగమనేని అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మెంటర్స్ ఝాన్సీ, పద్మావతి, రైతు యూనిట్ ఇన్‌చార్జ్ రాధా, ఉలిచి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బొద్దులూరివారిపాలెంలో రైతులు సాగుచేసిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.

రిటైర్డ్ పీడీ వరలక్ష్మికి వెన్నా దంపతుల పరామర్శ



వరలక్ష్మితో మాట్లాడుతున్న హనుమారెడ్డి, ఇందిర

పొదిలి రూరల్: ఇటీవల పాముకాటుకు గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయురాలు దోర్నాల వరలక్ష్మిని ఆదివారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి



చాపలమడుగులో మట్టి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు



మీర్జపేటలో రిటైర్డ్ జవాన్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

గిద్దలూరు రూరల్: ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తి చాటుకోవాలని లాన్ టెన్నిస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు డా.జి.కె.మోహన్‌రెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని క్లబ్‌రోడ్డులో టెన్నిస్ కోర్టు ఆవరణలో ఆదివారం జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాభూమి నా దేశం అనే సిద్ధాంతం ప్రతి ఒక్కరిలో ఉద్భవించాలన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవాలను ప్రజలు ఎంతో ఆనందంగా నిర్వహించుకోవాలని సూచించారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ రాఘవులు, ట్రెజరీ బాషా, వైస్ ప్రెసిడెంట్ గంజి శేఖర్, టెన్నిస్ క్రీడాకారులు మహేష్‌బాబు, డా.సతీష్, కంచర్ల కోటయ్య గౌడ్, టపావలి, మురళి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న నా భూమి–నాదేశం, నేలతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సాయికుమార్ తెలిపారు. ఆదివారం చాలపమడుగులో ఆజాదికా మహోత్సం వేడుకలను సర్పంచ్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకు, వారిని ఉత్తేజ పరిచేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం నేల తల్లికి పూజా కార్యక్రమం నిర్వహించి మట్టితో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, మొక్కలను నాటారు. ఎంపీడీవో మరియదాసు పాల్గొన్నారు.

ఘనంగా నా భూమి.. నాదేశం

తర్లుపాడు: మండలంలోని మీర్జపేట, గొల్లపల్లి, నాగేళ్లముడుపు, తాడివారిపల్లి గ్రామాల్లో నా భూమి – నాదేశం, నేలతల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగధనుల విజయ గాథలను గుర్తుకుచేసుకున్నారు. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల వల్ల స్వాతంత్ర్యం లభించి నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని జెడ్పీటీసీ సభ్యురాలు వెన్నా ఇందిరా హనుమారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. రిటైర్డ్ జవాన్లను సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి ఐక్యత చాటాలని ఎంపీడీఓ నరసింహులు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మురారి వెంకటేశయ్వర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వీరయ్య, తిరుమల బాలసుబ్బమ్మ, రామిరెడ్డి, జాన్‌రత్నం, ఎంపీటీసీ పార్వతీ రమేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కందుల సుజాత, వైస్ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఏపీఓ నాగరాజు, ఈసీ పెద్దన్న, వెలుగు ఏపీఎం విజయ, సచివాలయ సిబ్బంది, నాయకులు వెలుగొండారెడ్డి, మల్లారెడ్డి, శేషయ్య, అల్లూరయ్య, బాలగురవారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



టెన్నిస్ కోర్టు ఆవరణలో జెండా ఎగరవేసిన టెన్నిస్ క్రీడాకారులు

రైతుల అభివృద్ధికి కృషి చేయాలి



ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న మద్దిశెట్టి రవీంద్ర

తాళ్లూరు (ముండ్లమూరు): రైతు సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం అధ్యక్షులు పని చేయాలని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండలంలోని తూర్పుగంగవరంలో ఆదివారం నాటంబొట్లపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా యాడిక యలమందారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను అర్హతగల రైతులకు చేరువ చేయడంలో సహకారం సంఘాలది కీలకపాత్ర అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందిస్తామన్నారు. సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో అందించి రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రైతులకు సున్నా వడ్డీకే రుణాలు, పంటల బీమా పథకానికి చిత్తశుద్ధితో పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. సహకార సంఘం అధ్యక్షునిగా యాడిక యలమందారెడ్డి, సభ్యులుగా గుజ్జుల బ్రహ్మారెడ్డి, పులి అంజిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రవీంద్రను ఘనంగా సన్మానించారు. కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సర్పంచ్‌లు పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి, చిమటా సుబ్బారావు, బాపిరెడ్డి లక్ష్మమ్మ, నాగిరెడ్డి, ఎంపీటీసీ బాలకోటయ్య, నాయకులు పులి ప్రసాదరెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు

మార్కాపురం: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 19వ తేదీన మార్కాపురం పట్టణంలో గణపతి విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు విఘ్నేశ్వర సేవా సంఘ అధ్యక్షుడు గోపాలుని హరిహరరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సాయిబాబా మందిరంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా వినాయక విగ్రహాలను హరిజన, గిరిజన, బలహీన వర్గాలుండే ప్రాంతాల్లో మండలపాలు ఏర్పాటు చేసే వారు తమను సంప్రదించి పేర్లు నమోదు చేసుకుంటే విగ్రహాలను ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి దేవిశెట్టి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మోహన్, నాలి కొండయ్య యాదవ్, రామ్మోహన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హరిహరరావు

నూర్ బాషా సంఘం ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వర్లు

బేస్తవారిపేట: నూర్‌బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యక్షునిగా బేస్తవారిపేటకు చెందిన స్కూల్ అసిస్టెంట్ డి. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఆదివారం స్థానిక బీసీ కాలనీలో జరిగిన నూర్‌బాషా సంఘం సమావేశం జరిగింది. రాష్ట్ర నూర్‌బాషా (దూదేకుల) ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. పీర్ మహమ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. నీతి, నిజాయితీ, అంకిత భావంతో సంఘం సంక్షేమానికి, నూర్‌బాషా సంఘీయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వెంకటేశ్వర్లు తెలిపారు.



నియామక పత్రాన్ని అందుకుంటున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ముందడుగు



ర్యాలీ నిర్వహిస్తున్న సంస్థ నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: సమాజ సేవ చేయడంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ముందంజలో ఉంటుందని వ్యవస్థాపకుడు ఎస్.రామచంద్రారెడ్డి అన్నారు. గిద్దలూరులో సంస్థ స్థాపించి 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం వితాసుబ్బరత్నం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 98 మండలాల్లో 50 వేల సభ్యత్వాలతో సంస్థ పని చేస్తోందన్నారు. గిద్దలూరు అధ్యక్షుడు గుల్లా రామక్రిష్ణారెడ్డి, నిర్వాహకులు గంజిభ వీరయ్య, మహేశ్వరరావు, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కోటా సత్యమాంబదేవి పూజలు



బేస్తవారిపేట:ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి



కొనకనమిట్ల: ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి



మార్కాపురం టౌన్: ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

గంగమ్మతల్లికి పొంగళ్లు

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్లలో ఆదివారం సాయంత్రం గ్రామ దేవత గంగమ్మతల్లికి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉత్సవం నిర్వహించి పొంగళ్లు పెట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కుంకుమ బండ్లు కట్టి ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ముందుగా అమ్మవారి కళశంతో గ్రామోత్సవం నిర్వహించారు. మహిళలు బోనాలతో ఆలయానికి వచ్చి నైవేద్యాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి గ్రామం పాడి పంటలతో పచ్చగా ఉండాలని పూజలు చేశారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

మార్కాపురం టౌన్: పట్టణ శివారులో కొలువై ఉన్న అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు చేసి కుంకుమార్చన, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ పరిధిలో ఉన్న నాగమయ్య పుట్టకు, నాగమయ్య శిలలకు ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.



కొనకనమిట్ల: బారులు తీరిన కుంకుమ బండ్లు

సత్య సాయి మందిరంలో రక్తదానం

గిద్దలూరు రూరల్: సత్య సాయిబాబా 98వ జన్మదినం సందర్భంగా పట్టణంలోని రేడియో బావి సమీపంలో గల సత్యసాయి మందిరంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు అనంతరామయ్య మాట్లాడుతూ రక్తదానం చేసిన వారు ప్రాణదాతలుగా నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 50 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ సేవయే మాధవ సేవగా నమ్మి సత్యసాయి సేవామితి వారు సమాజంలో ముందుకు కొనసాగుతున్నామన్నారు. సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న దృశ్యం

పశ్చిమ ప్రకాశాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

మార్కాపురం: పశ్చిమ ప్రకాశాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాలు లేక కరువు పరిస్థితులు నెలకొన్నాయని, సహాయక చర్యలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు జి.బాలనాగయ్య, డీకేఎం రఫీ, రూబెన్, జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కన్నుమూత

ముండ్లమూరు: మండలంలోని రమణారెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నూకతోటి కోటయ్య (82) ఆదివారం కన్నుమూశారు. దళిత కుటుంబానికి చెందిన కోటయ్య 1995 - 2000 వరకు ముండ్లమూరు ఎంపీపీగా పని చేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం తెల్లవారుజామున కన్నుమూసినట్లు భార్య వెంకాయమ్మ తెలిపారు. ఆయనకి కుమారుడు ప్రభుదాసు, ఇద్దరు కుమార్తెలున్నారు. సోమవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆయన కుమారుడు ప్రభుదాసు తెలిపారు. మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రావు, మేదరమెట్ల వెంకట్రావు, ఏడుకొండలరెడ్డి, నాగినేని నాగేశ్వరరావు, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

వైఎస్సార్ సీపీ నాయకుని మృతి

దర్శి: మండలంలోని కొత్తపల్లి మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు ఇల్లూరి పెద్దగాలిరెడ్డి (84) ఆదివారం మృతి చెందారు. కిడ్నీల వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. గాలిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని నాయకులు సంతాపం ప్రకటించారు.



గాలిరెడ్డి మృతదేహం



నూకతోటి కోటయ్య (ఫైల్)

పంట పొలాలకు సాగునీరు విడుదల

చీమకుర్తి: పంట పొలాల సాగు నిమిత్తం సంతనూతలపాడులోని పెద్ద చెరువు నుంచి సాగునీటిని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆదివారం విడుదల చేశారు. నీరు వదిలేముందు పూజలు చేశారు. పెద్ద చెరువు పరిధిలో 400 ఎకరాల ఆయకట్టుకు, చిన్న చెరువు ద్వారా 125 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన గత నాలుగున్నరేళ్లలో ఎప్పుడూ సాగునీటికి ఇబ్బంది ఏర్పడలేదన్నారు. సాగునీటిని సద్వినియోగం చేసుకుని రైతులు వరి పంట సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, సొసైటీ ప్రెసిడెంట్ దుంపా యలమందారెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.



చెరువు నుంచి సాగునీరు విడుదల చేస్తున్న దుంపా చెంచిరెడ్డి

స్నేహం.. 'పూర్వం



నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పొదిలి రూరల్: వారంతా బాల్య మిత్రులు. ఒక చోట చదువుకున్నారు. 1992–93వ సంవత్సరంలో పదో తరగతి పూర్తయ్యాక కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా.. మరికొందరు వ్యాపారాలు, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. సుమారు 30 ఏళ్ల తరువాత ఆదివారం తాము చదువుకున్న పొదిలిలోని బాలుర ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు. చిన్ననాటి స్మృతులను నెమరువేసుకున్నారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు, విదేశాల్లో ఉన్న మిత్రులు సైతం ఆత్మీయ సమ్మేళనానికి రావడం విశేషం. 160 మంది ఉన్న బ్యాచ్‌లో 100 మంది హాజరయ్యారు. నాటి గురువులు డీఎల్ నరసింహారావు, ఎస్.శ్రీనివాసరావు, ఎస్కే అబ్దుల్‌రజాక్, కె.శ్రీనివాసరావు, ప్రభాకర్, జానకీరామ్, చంద్రమౌళిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. నిర్వాహకులు ముల్లా హసన్‌వలి(బడే) పి.వెంకట నాగేంద్రబాబు, షేక్ బాజీ, కలువ సుబ్బారావు, తోట మాధవి, శారద తదితరులు సమ్మేళనం విజయవంతం చేసేందుకు కృషి చేశారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

రాచర్ల: మండలంలోని సోమిదేవిపల్లె, పాలకవీడు, అనుమలవీడు గ్రామాల్లో గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పిటల్ అధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 343 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శుక్లాలు, కంటి సమస్యలతో బాధ పడుతున్న 43 మందికి, చెవి సమస్యలతో బాధ పడుతున్న ఏడుగురికి, ఎముకల సమస్యలతో బాధ పడుతున్న 5 గురికి, ఇతర సమస్యలతో బాధ పడుతున్న 8 మందిని మెరుగైన వైద్యం కోసం తరలిస్తున్నట్లు డాక్టర్ ఎస్.బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

క్లుప్తంగా

విశ్వకర్మ కౌశిల్ సమన్‌తో అభివృద్ధి

గిద్దలూరు రూరల్: విశ్వకర్మ కౌశిల్ సమన్ పథకాన్ని ప్రతి విశ్వబ్రాహ్మణుడు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి అన్నారు. పట్టణంలోని కాశికాంబ ఆలయంలో విశ్వబ్రాహ్మణుల సంఘ సభ్యులతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ కౌశిల్ సమన్ పథకం లబ్ధి పొందాలంటే ఆర్టిజన్ కార్డు తీసుకోవాలన్నారు. విశ్వకర్మ అభివృద్ధి సమితి నిర్వాహకులు కోటిలింగాచారి, బ్రహ్మానందం, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ముగిసిన కౌడు పీర్ల పండగ



పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

కొమరోలు: మండలంలోని సూరవారిపల్లెలో కౌడు పీర్లపండుగ వేడుకలు ఆదివారంతో ముగిశాయి. రంతు బాదుల్లాస్వామి, ఖాశిం స్వామి, పెద్దపీరయ్య స్వాముల కౌడు పీర్లపండుగను నాలుగు రోజులుగా సూరవారిపల్లె గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం పీర్లను పురవీధుల్లో ఊరేగించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.

టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన



టాలెంట్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులు

దర్శి: ప్రజా సంకల్ప వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన లభించింది. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మధిరె రంగసాయి రెడ్డి సుమారు నాలుగు వేల మంది విద్యార్థులకు పది సెంటర్‌లలో నిర్వహించారు. రంగసాయి రెడ్డి మాట్లాడుతూ దర్శి మండలంలో 2500 మంది హాజరైనట్లు చెప్పారు. దర్శి అసెంబ్లీ ఇన్‌చార్జ్ సిద్ది కోటిరెడ్డి మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్, ఆర్టీఏ చట్టాలు, ప్రాథమిక హక్కులు, బాధ్యతలు వంటి వాటిపై అవగాహన కలిగేలా ఈ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. దర్శి కో ఇన్‌చార్జ్ గంగిశెట్టి సాయితేజ, నాయకులు వెంకటేశ్వర్లు, హరీష్, వెంకటరెడ్డి, నవ్య పాల్గొన్నారు.

రిటైర్డ్ పీడీ వరలక్ష్మికి వెన్నా దంపతుల పరామర్శ



వరలక్ష్మితో మాట్లాడుతున్న హనుమారెడ్డి, ఇందిర

పొదిలి రూరల్: ఇటీవల పాముకాటుకు గురై చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయురాలు దోర్నాల వరలక్ష్మిని ఆదివారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్పీటీసీ వెన్నా ఇందిర పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

విద్యుదాఘాతానికి వ్యక్తికి తీవ్ర గాయాలు



తీవ్రగాయాలైన శేఖర్

కొమరోలు : ఓ ప్రైవేట్ రేటర్ విద్యుత్ స్తంభం పైకి ఎక్కి మరమ్మతులు చేస్తున్న సమయంలో విద్యుదాఘాతానికి గురై స్తంభం పై నుంచి కిందద్దాడు. ఈసంఘటన మండలంలోని పోసుపల్లె గ్రామసమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని ఇడమకల్లు గ్రామానికి చెందిన శేఖర్ ప్రైవేట్ ఆపరేటర్‌గా నిర్వహిస్తున్నాడు. లైన్‌మెన్ సహకారంతో శేఖర్ ఆదివారం పోసుపల్లె గ్రామసమీపంలో విద్యుత్‌స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ సరఫరా కావడంతో శేఖర్‌కు షాక్‌కు గురై కిందపడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. శేఖర్‌ను స్థానికులు గిద్దలూరు వైద్యశాలకు తరలించి మెరుగైన వైద్యం కోసం నంద్యాల వైద్యశాలకు తరలించారు.

వైద్య శిబిరానికి విశేష స్పందన

రాచర్ల: మండలంలోని సోమిదేవిపల్లె, పాలకవీడు, అనుమలవీడు గ్రామాల్లో గిద్దలూరు పట్టణానికి చెందిన డాక్టర్ బ్రహ్మానంద రెడ్డి హాస్పిటల్ అధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 343 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. శుక్లాలు, కంటి సమస్యలతో బాధపడుతున్న 43 మందికి, చెవి సమస్యలతో బాధ పడుతున్న ఏడుగురికి, ఎముకల సమస్యలతో బాధ పడుతున్న 5 గురికి, ఇతర సమస్యలతో బాధ పడుతున్న 8 మందిని మెరుగైన వైద్యం కోసం తరలిస్తున్నట్లు డాక్టర్ ఎన్.బ్రహ్మానంద రెడ్డి తెలిపారు.

ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి



చాపలమడుగులో మట్టి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు



మీర్జపేటలో రిటైర్డ్ జవాన్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

గిద్దలూరు రూరల్: ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి దేశభక్తి చాటుకోవాలని లాన్ టెన్నిస్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షుడు డా.జి.కె.మోహన్‌రెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని క్లబ్‌రోడ్డులో టెన్నిస్ కోర్టు ఆవరణలో ఆదివారం జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నాభూమి నా దేశం అనే సిద్ధాంతం ప్రతి ఒక్కరిలో ఉద్భవించాలన్నారు. ఆజాది కా అమృత్ మహోత్సవాలను ప్రజలు ఎంతో ఆనందంగా నిర్వహించుకోవాలని సూచించారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ రాఘువులు, ట్రెజరీ బాష, వైస్ ప్రెసిడెంట్ గంజి శేఖర్, టెన్నిస్ క్రీడాకారులు మహేష్‌బాబు, డా.సతీష్, కంచర్ల కోటయ్య గౌడ్, టపావలి, మురళి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న నా భూమి–నాదేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి సాయికుమార్ తెలిపారు. ఆదివారం చాలపమడుగులో ఆజాదికా మహోత్సం వేడుకలను సర్పంచ్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో దేశభక్తిని ప్రేరేపించేందుకు, వారిని ఉత్తేజ పరిచేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం నేల తల్లికి పూజా కార్యక్రమం నిర్వహించి మట్టితో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి, మొక్కలను నాటారు. ఎంపీడీవో మరియదాసు పాల్గొన్నారు.

ఘనంగా నా భూమి.. నాదేశం

తర్లుపాడు: మండలంలోని మీర్జపేట, గొల్లపల్లి, నాగేళ్లముడుపు, తాడివారిపల్లి గ్రామాల్లో నా భూమి – నాదేశం, నేలతల్లికి వందనం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగధనుల విజయ గాథలను గుర్తుకుచేసుకున్నారు. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల వల్ల స్వాతంత్ర్యం లభించి నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని జెడ్పీటీసీ సభ్యురాలు వెన్నా ఇందిరా హనుమారెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైలాన్ వద్ద ప్రతిజ్ఞ చేసి మొక్కలు నాటారు. రిటైర్డ్ జవాన్లను సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి ఐక్యత చాటాలని ఎంపీడీఓ నరసింహులు సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మురారి వెంకటేశయ్యర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వీరయ్య, తిరుమల బాలసుబ్బమ్మ, రామిరెడ్డి, జాన్‌రత్నం, ఎంపీటీసీ పార్వతీ రమేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ కందుల సుజాత, వైస్ సర్పంచ్ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఏపీఓ నాగరాజు, ఈసీ పెద్దన్న, వెలుగు ఏపీఎం విజయ, సచివాలయ సిబ్బంది, నాయకులు వెలుగొండారెడ్డి, మల్లారెడ్డి, శేషయ్య, అల్లూరయ్య, బాలగురవారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



టెన్నిస్ కోర్టు ఆవరణలో జెండా ఎగరవేసిన టెన్నిస్ క్రీడాకారులు

రైతుల అభివృద్ధికి కృషి చేయాలి



ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న మద్దిశెట్టి రవీంద్ర

తాళ్లూరు (ముండ్లమూరు): రైతు సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం అధ్యక్షులు పని చేయాలని దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండలంలోని తూర్పుగంగవరంలో ఆదివారం నాటంబొట్ల పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా యాడిక యలమందారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను అర్హతగల రైతులకు చేరువ చేయడంలో సహకారం సంఘాలది కీలకపాత్ర అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా మెరుగైన సేవలు అందిస్తామన్నారు. సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. రైతులకు అవసరమైన రుణాలను సకాలంలో అందించి రైతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. రైతులకు సున్నా వడ్డీకే రుణాలు, పంటల బీమా పథకానికి చిత్తశుద్ధితో పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. సహకార సంఘం అధ్యక్షునిగా యాడిక యలమందారెడ్డి, సభ్యులుగా గుజ్జుల బ్రహ్మారెడ్డి, పులి అంజిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్ష పదవి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, మద్దిశెట్టి రవీంద్ర, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రవీంద్రను ఘనంగా సన్మానించారు. కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సర్పంచ్‌లు పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి, చిమటా సుబ్బారావు, బాపిరెడ్డి లక్ష్మమ్మ, నాగిరెడ్డి, ఎంపీటీసీ బాలకోటయ్య, నాయకులు పులి ప్రసాదరెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వినాయక విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు



సమావేశంలో మాట్లాడుతున్న హరిహరరావు

మార్కాపురం: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 19వ తేదీన మార్కాపురం పట్టణంలో గణపతి విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు విఘ్నేశ్వర సేవా సంఘ అధ్యక్షుడు గోపాలుని హరిహరరావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని సాయిబాబా మందిరంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా వినాయక విగ్రహాలను హరిజన, గిరిజన, బలహీన వర్గాలుండే ప్రాంతాల్లో మండలపాలు ఏర్పాటు చేసే వారు తమను సంప్రదించి పేర్లు నమోదు చేసుకుంటే విగ్రహాలను ఉచితంగా అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి దేవిశెట్టి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మోహన్, నాలి కొండయ్య యాదవ్, రామ్మోహన్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నూర్ బాషా సంఘం ఉపాధ్యక్షునిగా వెంకటేశ్వర్లు



నియామక పత్రాన్ని అందుకుంటున్న ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు

బేస్తవారిపేట: నూర్‌బాషా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యక్షునిగా బేస్తవారిపేటకు చెందిన స్కూల్ అసిస్టెంట్ డి. వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఆదివారం స్థానిక బీసీ కాలనీలో జరిగిన నూర్‌బాషా సంఘం సమావేశం జరిగింది. రాష్ట్ర నూర్‌బాషా (దూదేకుల) ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. పీర్ మహమ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. నీతి, నిజాయితీ, అంకిత భావంతో సంఘం సంక్షేమానికి, నూర్‌బాషా సంఘీయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వెంకటేశ్వర్లు తెలిపారు.

ఘనంగా కోటా సత్యమాంబదేవి పూజలు



బేస్తవారిపేట:ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి



కొనకనమిట్ల: ప్రత్యేక అలంకరణలో గంగమ్మతల్లి



మార్కాపురం టౌన్: ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండహారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

గంగమ్మతల్లికి పొంగళ్లు

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్లలో ఆదివారం సాయంత్రం గ్రామ దేవత గంగమ్మతల్లికి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఉత్సవం నిర్వహించి పొంగళ్లు పెట్టారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. కుంకుమ బండ్లు కట్టి ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ముందుగా అమ్మవారి కళశంతో గ్రామోత్సవం నిర్వహించారు. మహిళలు బోనాలతో ఆలయానికి వచ్చి నైవేద్యాలు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి గ్రామం పాడి పంటలతో పచ్చగా ఉండాలని పూజలు చేశారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

మార్కాపురం టౌన్: పట్టణ శివారులో కొలువై ఉన్న అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వెంకటేశ్వర్లు అమ్మవారికి ప్రత్యేక అలంకారాలు చేసి కుంకుమార్చన, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ పరిధిలో ఉన్న నాగమయ్య పుట్టకు, నాగమయ్య శిలలకు ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్ల వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది శ్రీధర్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.



కొనకనమిట్ల: బారులు తీరిన కుంకుమ బండ్లు

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ముందడుగు



ర్యాలీ నిర్వహిస్తున్న సంస్థ నిర్వాహకులు

గిద్దలూరు రూరల్: సమాజ సేవ చేయడంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ముందంజలో ఉంటుందని వ్యవస్థాపకుడు ఎస్.రామచంద్రారెడ్డి అన్నారు. గిద్దలూరులో సంస్థ స్థాపించి 6 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం వితాసుబ్బరత్నం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 98 మండలాల్లో 50 వేల సభ్యత్వాలతో సంస్థ పని చేస్తోందన్నారు. గిద్దలూరు అధ్యక్షుడు గుల్లా రామక్రిష్ణారెడ్డి, నిర్వాహకులు గంజిభ వీరయ్య, మహేశ్వరరావు, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

సత్య సాయి మందిరంలో రక్తదానం



రక్తదానం చేస్తున్న దృశ్యం

గిద్దలూరు రూరల్: సత్య సాయిబాబా 98వ జన్మదినం సందర్భంగా పట్టణంలోని రేడియో బావి సమీపంలో గల సత్యసాయి మందిరంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సమితి అధ్యక్షుడు అనంతరామయ్య మాట్లాడుతూ రక్తదానం చేసిన వారు ప్రాణదాతలుగా నిలుస్తారన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 50 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ సేవయే మాదవ సేవగా నమ్మి సత్యసాయి సేవామితి వారు సమాజంలో ముందుకు కొనసాగుతున్నామన్నారు. సత్యసాయి సేవా సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

పశ్చిమ ప్రకాశాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

మార్కాపురం: పశ్చిమ ప్రకాశాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి సోమయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాలు లేక కరువు పరిస్థితులు నెలకొన్నాయని, సహాయక చర్యలు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు జి.బాలనాగయ్య, డీకేఎం రఫీ, రూబెన్, జవ్వాజి రాజు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ కన్నుమూత



గాలిరెడ్డి మృతదేహం



నూకతోటి కోటయ్య (ఫైల్)

ముండ్లమూరు: మండలంలోని రమణారెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నూకతోటి కోటయ్య (82) ఆదివారం కన్నుమూశారు. దళిత కుటుంబానికి చెందిన కోటయ్య 1995 – 2000 వరకు ముండ్లమూరు ఎంపీపీగా పని చేశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం తెల్లవారుజామున కన్నుమూసినట్లు భార్య వెంకాయమ్మ తెలిపారు. ఆయనకి కుమారుడు ప్రభుదాసు, ఇద్దరు కుమార్తెలున్నారు. సోమవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తామని ఆయన కుమారుడు ప్రభుదాసు తెలిపారు. మాజీ ఎంపీపీ మండలపు వెంకట్రావు, మేదరమెట్ల వెంకట్రావు, ఏడుకొండలరెడ్డి, నాగినేని నాగేశ్వరరావు, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

వైఎస్సార్ సీపీ నాయకుని మృతి

దర్శి: మండలంలోని కొత్తపల్లి మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు ఇల్లూరి పెద్దగాలిరెడ్డి (84) ఆదివారం మృతి చెందారు. కిడ్నీల వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. గాలిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని నాయకులు సంతాపం ప్రకటించారు.

పంట పొలాలకు సాగునీరు విడుదల



చెరువు నుంచి సాగునీరు విడుదల చేస్తున్న దుంపా చెంచిరెడ్డి

చీమకుర్తి: పంట పొలాల సాగు నిమిత్తం సంతనూతలపాడులోని పెద్ద చెరువు నుంచి సాగునీటిని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఆదివారం విడుదల చేశారు. నీరు వదిలేముందు పూజలు చేశారు. పెద్ద చెరువు పరిధిలో 400 ఎకరాల ఆయకట్టుకు, చిన్న చెరువు ద్వారా 125 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన గత నాలుగున్నరేళ్లలో ఎప్పుడూ సాగునీటికి ఇబ్బంది ఏర్పడలేదన్నారు. సాగునీటిని సద్వినియోగం చేసుకుని రైతులు వరి పంట సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, సొసైటీ ప్రెసిడెంట్ దుంపా యలమందారెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

స్నేహం.. 'పూర్వం



నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

పొదిలి రూరల్: వారంతా బాల్య మిత్రులు. ఒక చోట చదువుకున్నారు. 1992–93వ సంవత్సరంలో పదో తరగతి పూర్తయ్యాక కొందరు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిరపడగా.. మరికొందరు వ్యాపారాలు, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. సుమారు 30 ఏళ్ల తరువాత ఆదివారం తాము చదువుకున్న పొదిలిలోని బాలుర ఉన్నత పాఠశాలలో కలుసుకున్నారు. చిన్ననాటి స్మృతులను నెమరువేసుకున్నారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. సుదూర ప్రాంతాల్లో ఉన్నవారు, విదేశాల్లో ఉన్న మిత్రులు సైతం ఆత్మీయ సమ్మేళనానికి రావడం విశేషం. 160 మంది ఉన్న బ్యాచ్‌లో 100 మంది హాజరయ్యారు. నాటి గురువులు డీఎల్ నరసింహారావు, ఎస్.శ్రీనివాసరావు, ఎస్‌కే అబ్దుల్‌రజాక్, కె.శ్రీనివాసరావు, ప్రభాకర్, జానకీరామ్, చంద్రమౌలిని ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. నిర్వాహకులు ముల్లా హసన్‌వలి(బడే) పి.వెంకట నాగేంద్రబాబు, షేక్ బాజీ, కలువ సుబ్బారావు, తోట మాధవి, శారద తదితరులు సమ్మేళనం విజయవంతం చేసేందుకు కృషి చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ఒంగోలు రూరల్: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం బాగుంటుందని ఏపీడీ సుభాషిణి అన్నారు. మండలంలోని ఉలిచి గ్రామంలో రైతు సాధికారిక సంస్థ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ జిల్లా ప్రాజెక్ట్ వారు నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 20 సెంట్లలో సంవత్సరం పొడవునా ఆదాయంతో పాటు ఆరోగ్యకరమైన ఆకుకూరలు, కూరగాయలు పండించే విధానంపై అవగాహన కల్పించారు. ఏటీఎం మోడల్‌లో తయారు చేయడం గురించి వివరించారు. నేటి కాలంలో ఆకుకూరలు, కూరగాయల ధరలు మారుతూ ఉన్నాయని, ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా సాగు చేస్తే డిమాండ్ ఉందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి రాధా శింగమనేని అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మెంటర్స్ ఝాన్సీ, పద్మావతి, రైతు యూనిట్ ఇన్‌చార్జ్ రాధా, ఉలిచి సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం బొద్దులూరివారిపాలెంలో రైతులు సాగుచేసిన ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.